కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 29 సెప్టెంబర్ 2025

## శిల్పారామంలో అలరించిన దసరా ఉత్సవాలు..

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



దసరా ఉత్సవాలులో భాగంగా కడప శిల్పారామంలో సాంస్కృతిక కళావేదికపైన మిస్పా మూవీ పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన ఏయం డ్యాన్స్ అకాడమీ విద్యార్థి విద్యార్థులు తమ పల్లె జానపదాలు, శాస్త్రీయనృత్యాలు, సినీ నృత్యాలతలతో ప్రేక్షకులును హోరతించినాయి. తమ ఆనందం ప్రేక్షకులు చప్పట్ల రూపంలో తెలియపరిచినారు. శిల్పారామం పరిపాలన అధికారి ఎస్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ దసరా పండగ పర్వదిన సందర్భంగా 30వ తేదీలలో సంస్కృతిక కార్యక్రమాలలో ఉంటాయి. కడప నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం తీసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు.



ప్రొద్దుటూరులోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారం

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### శ్రీ కోదండ రామాలయంలో శ్రీ నరసింహావతారం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు

**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా అదివారం ఆలయ ప్రధాన అర్చకులు తంగి పవన్ కుమార్ శర్మ, లక్ష్మీనారాయణ శాస్త్రీయ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్రనామ అర్చన తో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు, అలాగే రాత్రి శ్రీ నరసింహావతారం అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు, ప్రత్యేక ఉభయ దాతలుగా ఆర్యవైశ్య శ్రీ రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపం యజమాని డా. రాచపూడి దిలీప్ గుప్తా సతీమణి హైమావతి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు, సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు తులసి సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులు నూకల రెడ్డయ్య, జాయింట్ సెక్రటరీలు వల్లం కొండు సత్యనారాయణ, విశ్వనాధుల శ్రీరాములు, ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్, జాయింట్ ట్రజరర్ తులసి శివతేజ, కొలిశెట్టి శివప్రసాదరావు, చాటకుండు వెంకట సుబ్బారావు, తోటంశెట్టి సతీష్ యలకంటి సుబ్బరాయుడు, బ్రహ్మదండ వెంకటసుబ్బయ్య, సముద్రాల లక్ష్మీనరసింహారావు, తులసి సుబ్బారావు, చిన్ని నవీన్ కుమార్, సాదు కృష్ణ, జూటూరు సురేష్ బాబు, సగల నాగరాజ తో పాటు పలువురు కమిటీ సభ్యులు ఉభయదారులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు పలువురు ఉబయదారులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు,దసరా సందర్బంగా స్వామివారిని దర్శించుకునేందుకు విషెస్ సంఖ్యల తరలివచ్చి స్వామివారికి కాయ, కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న పలువురు భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు.



## విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి



**బద్వేలు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులు విద్యతోపాటు ఇతర నైపుణ్య వృత్తులలోను మెలకువలు నేర్చుకుని రాణించినప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలరని జి సి డి ఓఆరోగ్య మేరీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ భానుమతిలు పేర్కొన్నారు. ఆదివారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణలో భాగంగా. దసరా సెలవులలో నిర్వహిస్తున్న ఇంటర్ షిప్ నేపథ్యంలో ఆదివారం 10వ తరగతి మరియు 12వ తరగతి విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షకులు ఐ టి ఐ టి ఎస్ విభాగం శిక్షకురాలు ఆర్. శ్రీ లక్ష్మి, అలాగే ఎలక్ట్రానిక్స్ సంబంధించి హిమబిందు ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణను వారు సందర్శించారు . ట్రేడ్స్ కు సంబంధించి ప్రైవేట్ సంస్థలలో 10 రోజులపాటు ట్రేడ్స్ వారీగా అవగాహన కల్పిస్తున్న కల్పించడం జరిగింది .ఫోటోషాప్, ఎడిటింగ్, వెడ్డింగ్ ఇన్విటేషన్, ప్రింటింగ్ ,ఆన్లైన్ బిల్లు, అలాగే రిపేర్ వర్క్, పార్ట్స్ ఎలా మార్చాలి వైరింగ్ కనెక్షన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు . శిక్షణతో పిల్లలు ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని ఏ విధంగా అందుతుందనే విషయాలపై తెలియడంతో పాటు భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టత ఎలా వస్తుంది అనే అంశాలపై విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.



ప్రొద్దుటూరు అమ్మవారి శాలలో శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారం



ప్రొద్దుటూరు చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి అలంకరణ



ప్రొద్దుటూరు శ్రీ లలిత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారం

## ఆర్నెళ్లలో మదనపల్లె జిల్లా హామీ ఏమైంది

### సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లను ప్రశ్నించిన జిల్లా సాధన సమితి సభ్యులు

**మదనపల్లి,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

తమ ప్రభుత్వం అధికారంలోకి వొచ్చిన మొదటి ఆరునెలల్లోనే, మదనపల్లెను జిల్లా ఏర్పాటు చేసి, ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని, సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ ఏమైందని జిల్లా సాధన సమితి కన్వీనర్ పీటీయం శివప్రసాద్ ప్రశ్నించారు. ఆదివారం స్థానిక జి.ఆర్.టి ఉన్నత పాఠశాల నందు మలిదశ మదనపల్లె జిల్లా ఉద్యమ సన్నాహక సమావేశం జరిగింది. ఈసమావేశంలో వక్తలు మాట్లాడుతూ మదనపల్లె జిల్లా సాధన కోసం, తొలివిడతలో 633 రోజుల పాటు సాగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన అందరికీ అభినందనలు తెలిపి, వారందర్నీ మలిదశ ఉద్యమంలోకి ఆహ్వానించడానికి, మదనపల్లె జిల్లా ఉద్యమ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు, నారా లోకేష్‌లు దీనిపై సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. అధికారం చేపట్టిన పదహారు నెలలు కావస్తున్నా మదనపల్లె జిల్లా ఏర్పాటు చేయలేదని, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా అసెంబ్లీ వేదికగా మూడుసార్లు మదనపల్లె జిల్లా కోసం డిమాండ్ చేసినా, చంద్రబాబు, లోకేష్ లు ఏమాత్రం స్పందించలేదన్నారు. రాబోయే రెండు నెలల్లోనే మదనపల్లె జిల్లా ఏర్పాటు కావాల్సివుందని, లేకుంటే ఆతర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విలువడుతుందని, ఎన్నికలు పూర్తవ్వగానే జనగనన మొదలౌతుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఆసమయంలో జిల్లా ఏర్పాటు సాధ్యం కాదని చెప్పారు. ఈ సమావేశంలో తంబళ్లపల్లి నాయకులు కె.వి. రమణ, మనోహర్ రెడ్డి, పుంగనూరు నాయకుడు అడ్వకేట్ శ్రీనివాసులు, పీలేరు నాయకుడు నాగరాజు, మదనపల్లె నాయకులు సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్, చైతన్య సొసైటీ నిర్వాహకుడు చరణ్, బాస్ నాయకులు పీర్ బాషా, వై. గంగాధర్, తలారి కృష్ణ, జి.వి. రమణ, సింగర్ రెడ్డెప్ప, తెట్టు శ్రీనివాసులు, డేగాని రమణ, డి. మోహన తదితరులతోపాటు బహుజన సేన నాయకులు జయన్న, భాను, వెంకీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అత్తిరాల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### తోగురుపేట అభివృద్ధికి సహకరిస్తా : టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



దాచాలమ్మ గుడిలో జగన్ రాజు

**రాజంపేట, సెప్టెంబర్28 ప్రభాతవార్త**

జిల్లాలోని ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం అతిరాల ఆలయ అభివృద్ధికి తన వంతు అంకితభావంతో కృషి చేస్తాన ని టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్రాజు అన్నారు. ఆదివారం అత్తిరాల ఆలయంలో రుద్రాభిషేకంలో జగన్మోహన్ రాజు పాల్గొన్నారు.హత్యరాల లో చమర్తికి నూతన పాలకవర్గం, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో అన్ని విధాల సహకరిస్తానని, స్వామివారికి అనునిత్యం అభిషేకాలు జరపాలని, దేవాలయాన్ని పరిశుభ్రంగా ఉంచి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ, ఆలయ మాజీ చైర్మన్ పూల నరసింహులు, గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్వీ రమణ, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి సుబ్రహ్మణ్యం నాయుడు, పోలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.తోగూరుపేట అభివృద్ధికి చేయూత అందిస్తా దాచాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న జగన్ రాజు ఆదివారం న తోగూరుపేట గ్రామంలోని దాచాలమ్మ అమ్మవారిని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాజు గ్రామంలో ఘనస్వాగతం ఆయనకు ఘనంగా సన్మానించడం జరిగినది. దేవాలయం వద్దకు చేరుకొని దాచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తోగురుపేట గ్రామస్తులు చమర్తి దృష్టికి పలు విషయాలు వీధిలైట్లు, సిమెంట్ రోడ్లు, ఇండ్ల పట్టాలు అడగడంతో ఆయన సానుకూలంగా స్పందించి కూటమి ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అరుణాచలం, శివకుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా సందర్భంగా నిరంతర నిఘాలో ప్రొద్దుటూరు టౌన్

- సీసీ కెమెరాలు, డ్రోన్‌లతో బందోబస్తు పర్యవేక్షణ
- ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ నందు కంట్రోల్ రూం ఏర్పాటు
- ఎగ్జిబిషన్‌కు వచ్చే వారికి పటిష్టబందోబస్తు
- ప్రొద్దుటూరు డీఎస్పీ భావన

**ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరులో దసరా పండగ అత్యంత వైభవంగా జరుగుతుందని అధిక సంఖ్యలో ఆలయాలకు, ఎగ్జిబిషన్‌కు వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ పి.భావన తెలిపారు. నిరంతరం సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో నిరంతరం నిఘా ఉంటుందన్నారు. మహిళలు, బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే ఆకతాయిల చేష్టలను శక్తి టీం పర్యవేక్షణలో కట్టడి చేయడం జరుగుతుందన్నారు. ఆలయాల వద్ద, ఎగ్జిబిషన్ వద్ద ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మున్సిపల్, వవైద్య, విద్యుత్తు, అగ్నిమాపక శాఖాధికారుల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే ప్రథమ చికిత్స, సీపీఆర్ చేసేందుకు అందుబాటులో హెల్త్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విజయ దశమి రోజున శమీ దర్శనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జమ్మి చెట్ల వద్ద, స్పెషల్ పార్టీలు, రోప్ పార్టీల సహాయంతో డ్రోన్ నిఘాతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. అమ్మవారి మెరశికి 150 మంది అదనపు సిబ్బందితో గట్టి భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రాబోవు 4 రోజుల పాటు భక్తుల సందడి మరింత ఎక్కువ కానున్నందున ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసులతో సహకరించాల్సిందిగా కోరారు. అత్యవసర సమయంలో డయల్ 100, 101, 102, 112, 9121100702 నంబర్లకు కాల్ చేయాలని పేర్కొన్నారు.

## పూలు పట్టువస్త్రాలతో అమ్మగారికి అలంకరణ..

**సుండుపల్లె, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ బండకాడ ఈడిగ పల్లెలో వెలసిన శ్రీ నాగారపమ్మ తల్లిని ఆదివారం ఉదయాన్నే పూజారులు అమ్మవారిని పూలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## మీనాక్షిదేవి అలంకారంలో అమ్మవారు

**దువ్వూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం నందు ఆదివారం వాసవి మాత మీనాక్షిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి శాల నందు అభిషేకాలు, కుంకుమార్చన, పూజలు నిర్వహించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. అలాగే శ్రీ కాళికా దేవాలయం నందు శ్రీ మహా చండీ దేవి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయాలకు వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆరవేటి సుబ్బారావు, లింగం పట్టాభి, వీవీ స్వామి, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరులోని శ్రీ రాజరాజేశ్వరి గుడిలో బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారం

## వెండి గొడుగు అందించిన భక్తుడు

**పులివెందుల సెప్టెంబరు 28, ప్రభాత వార్త :**

పులివెందుల పట్టణంలో వెలిసిన శ్రీ అంకాలమ్మ దేవస్థానంలో ఆదివారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు ఉదయం మాజీ కోఆప్షన్ నెంబర్ పసుపులేటి రవి శంకర్ కుటుంబం 2:30 కిలోల వెండి గొడుగును అమ్మవారికి కుటుంబ సమేతంగా తరలివచ్చి అందజేశారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు యధావిధిగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సురేష్ బాబు చంద్రశేఖర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి వెంకట నాగేంద్రప్రసాద్, ఈవో కెవి రమణ, ఆలయ కార్యవర్గ సభ్యులు బాబురెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి వెండి గొడుగు అందిస్తున్న భక్తుడు రవిశంకర్ కుటుంబం

## అఖిలాండేశ్వరి ... చాముండేశ్వరి...

**రాజంపేట, సెప్టెంబర్28 ప్రభాతవార్త**

అఖిలాండేశ్వరి... చాముండేశ్వరి... దయ కనుమా అంటూ భక్తులు ఆదివారం రాజంపేట పట్టణంలో అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక అమ్మవారి శాలలో వాసవి మాత గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలను నిర్వహించారు. స్నపన తిరుమంజన సేవను అర్చకులు భక్తిశ్రద్ధలతో చేశారు. అనంతరం అమ్మవారికి పంచహారతులను ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు.అలాగే వీరే చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారు పార్వతీ మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు.



గాయత్రి దేవి



పార్వతి మాత

## విద్యార్థులలో ప్రతిభను గుర్తించడం సంతోషం దాయకం

**పులివెందుల, సెప్టెంబరు 28, ప్రభాత వార్త :**



రాంగోపాల్ రెడ్డి ని ఆహ్వానిస్తున్న యు ఎస్ ఓ సభ్యులు

విద్యార్థులలో ప్రతిభను గుర్తించడం ఎంతో సంతోషదాయకమని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇస్తా వేదికగా 62వ ఆల్ ఇండియా చిల్డ్రన్స్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. దేశవ్యాప్తంగా పిల్లల లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహిస్తున్న యు ఎస్ ఓ సంస్థకు అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ మీనా జైన్ , వైస్ ప్రెసిడెంట్ నిఖిల్ బూమ్రా జాతీయ కౌన్సిల్ సభ్యుడు దాసరి భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కాలేజి,గర్ల్స్ హై స్కూల్ నిర్లక్ష్యం ఎవరిది...??


అసంపూర్తి భవనాలను పరిశీలిస్తున్న దృశ్యం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మైదుకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని మైదుకూరు పట్టణ పాలిటెక్నిక్ కళాశాల భవనానికి నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అసెంబ్లీలో ప్రస్తావిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరిన విషయం అందరికీ తెలిసిందే దీనిపై పాలిటెక్నిక్ కాలేజీ, గర్ల్స్ హై స్కూల్ నిర్మాణంలో జరిగిన నిర్లక్ష్యంపై వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల కోసం గత ప్రభుత్వంలతో మాట్లాడి నియోజకవర్గంలో ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని అభివృద్ధి చెందాలంటే విద్య ఎంతో అవసరమని పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అంతేకాకుండా రాష్ట్రంలో పాలిటెక్నిక్ కళాశాలలు ప్రకటిస్తూ బేతంచెర్ల, గుంతకల్, మైదుకూరు ప్రకటించారని మిగతా చోట్ల మూడు బ్రాంచ్లు ఏర్పాటు చేస్తే మైదుకూరు పాలిటెక్నిక్ కళాశాలకు ఆరు బ్రాంచ్లు ఏర్పాటు చేయడంతో పాటు కాలేజీకి స్థలం నిధులు ప్రాధాన్యత ఇస్తూ 34 కోట్ల 97 లక్షలు నాబార్డు నిధులు, శెట్టి వారి పల్లె పొలంలో ఐదు ఎకరాల స్థలం కేటాయించడంతో జీవోలు కూడా పాస్ చేశారని మీడియాకు చూపించారు.అయితే ప్రభుత్వం మారడంతో 16 నెలల కాలంలో పాలిటెక్నిక్ కళాశాల టెండర్లు పిలవడంలో నిర్లక్ష్యం చేశారని అలాగే కడప రోడ్డు జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో ఉన్న గర్ల్స్ హై స్కూల్ అనేక ఇబ్బందులు ఉన్నాయని గర్ల్స్ హై స్కూల్ స్థలం నంద్యాల రోడ్డు అనుకుంట 18వ వార్డు పరిధిలో ఉన్న స్థలం ఆక్రమణ కాకుండా విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గత ప్రభుత్వంలో నాడు నేడు కింద నిధులు మంజూరు చేసి 70 శాతం పనులు పూర్తి చేసాము. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16 నెలలు గడిచిన మిగిలిన 30 శాతం పనులు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గర్ల్స్ హై స్కూల్ 30 శాతం జరగాల్సిన పనులకు కూడా గత ప్రభుత్వంలో నాడు నేడు కింద 15 లక్షల రూపాయలు కూడా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎలాంటి పనులు చేయకపోగా గర్ల్స్ హై స్కూల్ నిధులు 15 లక్షల మిగులుపై కూడా వెనక్కి లాగేసుకున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే నియోజకవర్గం లో మైదుకూరు అభివృద్ధిలో దృష్టి సారించి గత ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పాలిటెక్నిక్ పాఠశాల, గర్ల్స్ హైస్కూల్ నిర్మాణంలో నిర్లక్ష్యాన్ని కొనసాగించకుండా అందుబాటులోకి తేవాలని కోరారు.

### క్యూఆర్ కోడ్ తో పోస్టర్ విడుదల,

కూటమి ప్రభుత్వంలో వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల పైన పెడుతున్న కేసులను ప్రతి ఒక్కటి డిజిటల్ బుక్‌లో నమోదు అవుతాయని ప్రతిదానికి సమాధానము ఉంటుందని ఇకపై కూడా ఎన్ని కేసులు పెట్టుకున్న భయపడే ప్రసక్తే లేదని మా ప్రభుత్వం వస్తానే మేము కూడా చూపిస్తామన్నారు. సమావేశం అనంతరం నంద్యాల్ రోడ్డు అనుకుంట 18 వ వార్డులో నిర్మించిన గర్ల్స్ హై స్కూల్ భవనాల సముదాయాన్ని నాయకులతో కార్యకర్తలతో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడితోపాటు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోగ నిర్ధారణ తోనే జరిగే ఎక్కువ నష్టాన్ని నివారించవచ్చు

### ప్రముఖ గుండ వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్ వర్మ



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

గుండె సంబంధిత రోగ నిర్ధారణ తోనే జరిగే ఎక్కువ నష్టాన్ని నివారించవచ్చని శ్రీ శ్రీ హోలీ స్టిక్ హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ వర్మ తెలిపారు ఈనెల 29న ప్రపంచ హార్ట్ దినోత్సవ సందర్భంగా స్థానిక గాంధీ రోడ్డు లోని శ్రీ శ్రీ పోలిస్టిక్ హాస్పిటల్ నుండి విజయకుమార్ హాల్ రాజు సర్కిల్ మీదుగా శివాలయం వీధి కొత్త బస్టాండ్ వరకు వాక్ థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ ప్రపంచ హార్ట్ దినోత్సవం సందర్భంగా శ్రీ శ్రీ పోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వాక్ థాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఉండ సంబంధిత వ్యాధులు పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గుండెనొప్పి వచ్చే ముందు లక్షణాలు చాతి నొప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అలసట మరియు గుండె దడ లాంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే గుండె సంబంధిత వైద్య సహాయం తీసుకోవడం ఎంతో అవసరం అన్నారు ఎందుకంటే ప్రారంభంలోనే రోగ నిర్ధారణ చేసుకోవడం వల్ల ఎక్కువ నష్టాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు గుండె ఆరోగ్యంగా ఉండాలంటే కనీసం రోజుకు 30 నిమిషములు వ్యాయామం చేయాలని మరియు ఆహారంలో కొవ్వు పదార్థాలను తగ్గించుకోవాలని ప్రస్తుత వేగవంతమైన జీవన శైలిలో ఏర్పడే ఒత్తిడిని తగ్గించుకోవాలని మంచి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు ఎందుకంటే నివారణ కన్నా అంతకంటే చికిత్స లేదని తెలిపారు కావున ప్రతి ఒక్కరూ గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ పోలిస్టిక్ హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన హార్ట్ ప్యాకేజీని ఆవిష్కరించారు. సుమారు 3000 రూపాయలు ఖర్చయ్యే గుండె సంబంధిత పరీక్షలకు కేవలం 699 రూపాయలకే శ్రీశ్రీ హోలీస్టిక్ హాస్పిటల్ యాజమాన్యం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల మునిరెడ్డి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హరీష్ బాబు జనరల్ మేనేజర్ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యుడీషియల్ సర్వీస్ పరీక్ష అర్హతకు న్యాయవాదిగా మూడేళ్ళు ప్రాక్టీస్ తప్పనిసరి

(సుప్రీం కోర్టు పునరుద్ఘాటన)

బద్వేలు లీగల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : జ్యుడీషియల్ సర్వీస్ పరీక్షలు వ్రాయాలని భావించేవారు న్యాయవాదిగా 3 సంవత్సరములు ప్రాక్టీస్ నిబంధనపై గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవరించాలని కోరుతూ దాఖలైన పిటీషన్ విచారణను భారత అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. న్యాయసేవలో ఎంట్రీ లెవల్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థి న్యాయవాదిగా కనీసం మూడేళ్ళు ప్రాక్టీస్ చేయాలనే సుప్రీం కోర్టు ఇటీవల నిర్ణయం ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న జడ్జీలు కూడా ఈ పరీక్షకు హాజరయ్యేందుకు అనుమతించాలని కోరుతూ మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ జడ్జి దాఖలు చేసిన పిటీషన్‌పై భారత అత్యున్నత న్యాయస్థానం సిజెఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేస్తూ జ్యుడీషియల్ సర్వీస్ పరీక్షలు వ్రాయాలని కోరుకునే లా గ్రాడ్యుయేట్స్ కనీసం మూడేళ్ళ పాటు కోర్టులో ప్రాక్టీస్ చేసి వుండాలంటూ ఈ ఏడాది మే నెలలో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును సవరించేందుకు ధర్మాసనం నిరాకరిస్తూ ఈ తీర్పులో మార్పులు చేస్తే అనేక సమస్యలకు దారి తీస్తాయని అభిప్రాయపడింది. కాగా తాజాగా న్యాయ విద్యాభ్యాసం పూర్తి చేసిన పట్టభద్రులు ఎంట్రీ లెవల్ జ్యుడీషియల్ సర్వీస్ పరీక్షలకు సిద్ధం కావడాన్ని నిషేధించడంతో పాటు మూడేళ్ళు న్యాయవాదిగా అనుభవం గడించిన వారే ఈ పరీక్షకు అర్హులని సిజెఐ జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పును వెలువరించింది. లా ఇంటర్న్‌లుగా పనిచేసిన వారి అనుభవాన్ని పరిగణన లోనికి తీసుకోవచ్చని కూడా ధర్మాసనం స్పష్టం చేస్తూ జ్యుడీషియల్ సర్వీస్ పరీక్ష అర్హతకై న్యాయవాదిగా మూడేళ్ళు ప్రాక్టీస్ తప్పనిసరి అని పునరుద్ఘాటిస్తూ తే.16-5-2025 దీన ఈ తీర్పును వెలువరించింది. (ఎంఎ ఇన్ ఆల్ ఇండియా జడ్జెస్ అసోసియేషన్ మరియు ఇతరులు ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు డబ్ల్యుపి(సి) నెం.1022/1989)

## ఎస్ఆర్ఐటీ, కేంబ్రిడ్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎంఓయూ



ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: మండలంలోని లింగాపురంలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల ప్రపంచ సహకారం పెంపొందించే దిశలో బెంగళూరులోని కేంబ్రిడ్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నార్త్ క్యాంపస్ వారితో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేయడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఆదివారం కళాశాలలో జరిగిన ఈ ఒప్పందం వలన విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర కార్యక్రమాలు నానో టెక్నాలజీ మరియు మెటీరియల్స్ సైన్స్‌లో అత్యాధునిక పరిశోధన, ఉమ్మడి డిగ్రీ కార్యక్రమాలు, వర్కుషాప్‌లు, సాంస్కృతిక మార్పిడి చొరవలను అనుమతిస్తూ ప్రపంచ అవకాశాలు తమ విద్యార్థులకు లభిస్తాయని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, ఈఎంఓయూ పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పి కొత్తపల్లి గంగమ్మ తల్లికి, ప్రత్యేక పూజలు



సిద్ధవటం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

సిద్ధవటం మండలం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మండలంలోని పి కొత్తపల్లి గ్రామంలోని గంగమ్మ ఆలయంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి తొమ్మిది రోజులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి ఆదివారం ఆలయ అర్చకులు మల్లికార్జున శర్మ మాట్లాడుతూ నవరాత్రులు పురస్కరించుకొని మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి అనుగ్రహం కోసం చండీ హోమం, గణపతి పూజ, మహా సరస్వతి హోమం, పూర్ణాహుతి మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించామని రాత్రికి గంగమ్మ అమ్మవారు, మహిషాసుర మర్ది నీ దేవి అలంకారముతో భక్తులకు దర్శనమిస్తుందని నవరాత్రుల్లో అమ్మవారి పూజ చేసేవారికి అమ్మవారి అనుగ్రహం తప్పక లభిస్తుందని ఉద్యోగ వ్యాపార కుటుంబ సమస్యలతో బాధపడుతున్న వారికి తొలగిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మహిళల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

ఒంటిమిట్ట సెప్టెంబర్ 28( ప్రభాతవార్త)



ఒంటిమిట్ట మండలం మంటపంపల్లి గ్రామ ఇరుకు రాళ్ల బోటు పరిసర ప్రాంతాల్లో ఆదివారం ద్విచక్ర వాహన ప్రమాదం జరిగింది. తెలిసిన వివరాల మేరకు కడప కేంద్రం మరాటి వీధికి చెందిన సుగుణ(17), సాయి కిరణ్(23), వీరి నానమ్మ ఆదెమ్మ(65) ముగ్గురు రాజంపేట నుంచి స్వగ్రామమైన కడపకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న నేపథ్యంలో సుగుణ, సాయికిరణ్ గాయపడ్డారు. వీరి నానమ్మ ఆదెమ్మ మృతి చెందినట్లు 108 సిబ్బంది భాస్కర్ స్పష్టం చేశాడు. సమాచారం తెలిసిన వెంటనే ఒంటిమిట్ట వైద్యశాల 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన ఇరువురిని మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. మృతురాలు ఆదెమ్మను కడప రిమ్స్ కు తరలించడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కృష్ణమూర్తి భౌతిక కాయానికి నివాళులు.

తంబళ్లపల్లె సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీకి అంకితమైన తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లి కు చెందిన సీనియర్ నాయకుడు కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహానికి తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబాన్ని ఓదార్చి మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన కృష్ణమూర్తి సేవలను కొనియాడి ఓ సీనియర్ నాయకుడిని పార్టీ కోల్పోవడం విచారకరమని కల్పనా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్దమ్మ, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, రామచంద్రారెడ్డి, సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామ్మూర్తి నాయుడు, పురుషోత్తం, వీరాంజనేయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలకు అధికారులు స్పందించాలి

### ఎంపీపీ కంభం సతీష్ కుమార్ రెడ్డి

పీలేరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :


మాట్లాడుతున్న ఎంపీపీ సతీష్ కుమార్ రెడ్డి

ప్రజాప్రతినిధులు సమస్యలు చెప్పినప్పుడు అధికారులు మాట్లాడి సమాధానం ఇవ్వాలని, ఫిర్యాదులు మళ్ళీ వస్తే పరిస్థితి మరోలా ఉంటుందని ఎంపీపీ సతీష్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. పీలేరు ఎంపీపీ కంభం సతీష్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కొందరు యువకులు గంజాయి సేవించి ద్విచక్రవాహనాలపై ఫీట్లు చేస్తూ, ఇతర వాహనదారులు, పాదచారులను భయాందోళనలకు గురి చేస్తున్నారంటూ స్థానికులు తన దృష్టికి తెచ్చారని పీలేరు మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉదయ్ కుమార్, ఎస్ఐ రహీంకు తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు సుభాషిణి మాట్లాడుతూ రేగళ్ల పంచాయతీ బోడిదొడ్డిపల్లెలో బోరు తవ్వించి రెండేళ్లు దాటుతున్నా ఇప్పటికీ విద్యుత్ మోటరు అమర్చలేదన్నారు. కాకులారంపల్లి సర్పంచ్ హరిణి మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ వాసులు తాగు నీటికి ఇబ్బంది పడుతున్నా పైపులు ఏర్పాటు చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. వేపులబైలు పాడి రైతులు గడ్డి సాగుచేసినా ఉపాధి హామి పథకంలో బిల్లులు ఇవ్వడం లేదని సభ్యుడు మదుసూదన్ రెడ్డి ఆరోపించారు. సమావేశంలో మండల కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాష, ఇతర ఎంపీటీసీలు, సర్పంచిలు, ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప, ఏవో రమాదేవి, ట్రాన్స్కో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు ఖాదర్ ఇలాహి, ఇరగన్న, రమణయ్య, డాక్టర్ రాధా మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల నిరక్ష్యం స్పష్టంగా కనబడుతోంది

పీలేరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్లో చోటుచేసుకున్న ఘటనపై ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడానికి, తమ భవిష్యత్తు నిర్మించుకోవడానికి ఆశ్రయించే హాస్టల్స్‌లో ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరమన్నారు. ఈ ఘటనలో కళాశాల యాజమాన్యం నిరక్ష్యం స్పష్టంగా బయటపడిందని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు విద్యా, పోలీస్‌శాఖ మరియు సంబంధిత అధికారులు దర్యాప్తు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థుల హక్కులు, భద్రత కోసం ఎన్.ఎస్.యూ.ఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి

### డాక్టర్ కిరణ్ లక్కిరెడ్డి, డాక్టర్ సౌమ్యారెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలనిడాక్టర్ కిరణ్ లక్కిరెడ్డి, డాక్టర్ సౌమ్యారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని వెంకటేశ్వర్ల పేటలోని సరస్వతీ విద్యా మందిరంలో వరల్డ్ కార్డియాలజీ డే సందర్భంగా కార్డియాలజీ, న్యూరాలజీ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, 2డి ఎకో, నరాల సంబంధిత వ్యాధులకు సంబంధించి దాదాపు 170 మంది ప్రజలు చికిత్స పొందారు. ఈ సందర్భంగా పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ తాము స్వతహాగా జమ్మలమడుగు వాసుల మైన హైదరాబాద్ లో వైద్యులు గా పని చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం చిన్న వయసులోనే గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్స్ అధికంగా వస్తున్నాయని, అధికంగా బయటి ఆహారం తినడం, శారీరక శ్రమ తగ్గడం వలనే ఈ పరిస్థితి అని కావున పోషకాహారం తీసుకుంటూ వ్యాయామం లేదా వాకింగ్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోనా ప్రభాకర్ రెడ్డి, గోనా రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కవి చక్రవర్తి గుర్రం జాషువా..

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



సమరసతా స్వరం, జాతీయగళం, కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ, నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా అని బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి సుబ్బారెడ్డి, బిజెపి నేత బీరం సుబ్బారెడ్డి అన్నారు. గుర్రం జాషువా 131వ జయంతిని ఆదివారం కడప సిపి బ్రౌన్‌భాషా పరిశోధన కేంద్రంలో గుర్రం జాషువా రచనలపై సదస్సును కడప జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ముఖ్య అతిథిగా బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కర్నాటి ఆంజనేయ రెడ్డి విచ్చేసారు. సదస్సులో ముఖ్య వక్తలు గా తెలుగు ఉపాధ్యాయులు డా.జి వి సాయి ప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు డా. అనుగూరు చంద్రశేఖర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, తెలుగు అధ్యాపకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, తెలుగు అధ్యాపకులు డా. పొదిలి నాగరాజు జాషువా సాహిత్యం, రచనలపై విలువైన సమాచారాన్ని అందించారు.

## తెలుగు గంగ పంట కాలువలను పూర్తి చేయాలి

దువ్వూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



జిల్లాలో ప్రధానమైన తెలుగు గంగా ప్రాజెక్టుకు సంబంధించి పంట కాలువలను అలాగే చెరువులకు నీటిని విడుదల చేసే తూములను పూర్తి చేయాలని రైతు సేవా సమితి అధ్యక్షుడు ఏవి రమణ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన దువ్వూరులో తెలుగు గంగ నీటి కోసం రైతు సేవా సమితి చేపట్టిన గ్రామ బాట కార్యక్రమమునకు సంబంధించి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా లక్ష 67 వేల ఎకరాలు సాగునీటి ఆయకట్టు కలిగిన తెలుగు గంగా ప్రాజెక్టు రైతులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ప్రాజెక్టు కింద పంట కాలువలు, తూములు ఏర్పాటు చేసేందుకు అక్టోబర్ 1వ తేదీ నుండి దువ్వూరు మండలంలోని తెల్లబసాయపల్లె వద్ద నుండి జిల్లా రైతు సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ బాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 22 సంవత్సరాలు అయినా ఇంతవరకు ఉప కాలువలను, తూములను నిర్మించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణయ్య, సుబ్బారెడ్డి, కొండారెడ్డి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## 2025లో ఫలితాలు సాధించిన బలిజ సభ్యులకు సన్మానం

బద్వేలు ,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

డీఎస్సీ 2025 లో ఉత్తీర్ణత సాధించిన బద్వేల్ లో ఉన్నటువంటి బలిజ కులస్తులను కె ఆర్ .టీమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నెల్లూరు రోడ్ లోనీ జీవికే ఫంక్షన్ హాలులో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.. డీఎస్‌సి సాధించిన వారిలో ముంతల వెంకట కవిత, నల్లి అరుణ, సుగితి శారద, హనుమంతు కళ్యాణి, అక్కిశెట్టి ప్రమీల ,గుడిసిపాటి ప్రభాకర్ ను సన్మానించడం జరిగింది.. అలాగే అండర్ 15 నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రావీణ్యత సాధించిన నల్లి సాయి నిహాస్ ను పలువురు ప్రశంసించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ధర్మిశెట్టి వెంకటరమణ , సాయి హరిణి బ్యూటీ క్లినిక్ అండ్ ఇన్స్టిట్యూషన్ అధినేత్రి ఆవుల సుజిత లు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో దద్దం వెంకటేశ్వర్లు, ఎల్ ఐ సి సుబ్బారావు , మువ్వా నరసింహులు , ఉపాధ్యాయులు బ్రహ్మయ్య , రామాయణపు శ్రీనివాసులు , రామాయణపు వెంకటరమణ,సింగ సాని కిరణ్ లు పాల్గొన్నారు. అలాగే కే ఆర్ అడ్మిన్ టీం తోట రాము, గోగురామయ్య, గాజుల హరికృష్ణ, గాజులు వంశీ రాయల్, కొమ్మూరి సుబ్రహ్మణ్యం, ముంతల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## త్యాగ శీలి విప్లవ కారుడు భగత్ సింగ్

వేంపల్లి సెప్టెంబర్ 28 : ప్రభాతవార్త



భారత దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప భారతీయ విప్లవ కారుడు భగత్ సింగ్ అని జన సేనపార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ జాతీయోద్యమానికి ఉత్తేజితులను చేసిన దేశ భక్తుడని కొనియా డారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకుడు నాగ మల్లి కార్జున, రామయ్య, నారాయణ, మహబూబ్ బాషా, ఉదయ్, కిరణ్, వేణు గోపాల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ బిల్లు వెనక్కు తీసుకోవాలి

మదనపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త


పాదయాత్ర చేస్తున్న దృశ్యం

వర్గీకరణ బిల్లు వెనక్కి తీసుకోకుంటే చంద్రబాబు పాలనకు ఇదే చివరి రోజులని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ తెలిపారు. ఆదివారం మదనపల్లెలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు అతిథిగా విచ్చేశారు. కుప్పం నుంచి మొదలైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఆదివారం మదనపల్లికి చేరుకుంది. నిమ్మనపల్లె క్రాస్ వద్ద మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతర అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ మహా పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తొందర బాబు నాయుడుగా తయారయ్యాడని ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం తెచ్చిన ఎస్సీ వర్గీకరణ చెల్లదన్నారు. కేవలం ఏపీ, తెలంగాణలో మాత్రమే వర్గీకరణ జరిగిందన్నారు. ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్ లు మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు 15 నుంచి 20 శాతం పెంచాలన్నారు. క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దళిత సంఘాలు నాయకులు, విద్యార్థి, యువజన సంఘం, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణపై ట్రోల్ చేయడం సిగ్గుచేటు

మదనపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త


మాట్లాడుతున్న దృశ్యం

ఎమ్మెల్యే బాలకృష్ణపై వైసీపీ శ్రేణులు ట్రోల్ చేయడం సిగ్గుచేటని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు. ఆదివారం నిమ్మనపల్లి సర్కిల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పట్లో సినీ నిర్మాతలు,హీరోలను తన ఇంటికి పిలిపించి అవమానించారనే విషయాన్ని ప్రస్తావించారన్నారు. దీనిపై ఎమ్మెల్యే బాలకృష్ణ కలుగజేసుకుని మాజీ సీఎం జగన్ సైకో అని సంబోధించాడని, ఈ విషయంపై వైసీపీ శ్రేణులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. కుల రాజకీయాలతో లబ్ధి పొందాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. చిరంజీవిని ఏదో అనేశారని పోస్టులు పెడుతున్నారని,ఆయనంటే తమకెంతో అభిమానమని స్పష్టం చేశారు. టీ కప్పులో తుఫాను సృష్టించాలనే భ్రమను విడనాడాలన్నారు. బాలకృష్ణ వ్యాఖ్యలను వైసిపి నాయకులు తప్పు పట్టడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.

## ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యా రంగ సమస్యలైన ఫీజు రియంబర్స్మెంట్ కోసం పోరాటాలు నిర్వహిస్తామని ప్రగతిశీలవిద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు పేర్కొన్నారు. భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలలో నిలిచి విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8400 కోట్ల రూపాయలు ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మలిదశ ఉద్యమాన్ని కళాశాల యాజమాన్యంతో కలసి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు ఆర్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి భరత్, పిఎస్‌యు జిల్లా కార్యదర్శి గోపి నాయకులు జీవన్,రత్నపాల్, ఇమ్మానుయేల్ రాజు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థి జశ్వంత్ రోడ్డు ప్రమాదంలో మృతి

తంబళ్లపల్లె సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



మండలంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న ఈ రమేష్ బాబు, శివ కేశవమ్మ ల కుమారుడు జశ్వంత్ (21) స్థానికంగా ప్రాథమిక విద్య పూర్తి చేసి బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం ఉదయం మార్యాపురంలో తన స్నేహితునితో ద్విచక్ర వాహనంలో వెలుతూ ఆర్టీసీ బస్సు ఢీకొని రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. జశ్వంత్ మృతి చెందిన వార్త తెలియడంతో తండ్రి రమేష్, శివకేశవమ్మ కుటుంబ సభ్యులు కుప్పకూలిపోయారు. దసరా పండుగకు వస్తానని చెప్పి తిరిగిరాని లోకాలకు వెళ్లేవా నాయన అంటూ తల్లి శివకేశవమ్మ అర్ధనాదాలు ప్రతి ఒక్కరి కంట కన్నీరు ఒలికింది. జశ్వంత్ మృతి చెందిన సంఘటన తెలుసుకున్న బంధువులు, స్థానిక నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి జశ్వంత్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

## సూపర్ హిట్ అని సిఎం చెప్పడం హాస్యాస్పదం

వేంపల్లి: సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని అసెంబ్లీ సాక్షిగా సిఎం చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన హామీలు అమలుకు నోచుకోలేదని. నిరుద్యోగ యువతకు భృతి 15 నెలలైనా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. ఆడబిడ్డ నిధి కింద 19- 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం హామీ ఇంతవరకు లేదు. ఈ విధంగా ఆడబిడ్డలను నమ్మించి కూటమి ప్రభుత్వం మోసగించిందని తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా సూపర్ సిక్స్ లోని పైన పేర్కొన్న హామీలను అమలు చేయాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కార్యకర్తలకు డిజిటల్ బుక్ విధానముతో పెద్ద పేట

మదనపల్లి సెప్టెంబర్ 28 ప్రభాత్‌వార్త

అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు రక్ష, కష్టపడే కార్యకర్తకు గుర్తింపు డిజిటల్ బుక్ అని జగన్మోహన్ రెడ్డి 2.0 అమలుకు ఇదే నాంది అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. వైసిపి పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకునిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలవడానికి అవెన్యూ రోడ్డు వైసిపి కార్యాలయంలో డిజిటల్ బుక్" ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులతో కలిసి డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలకు అండగా, ప్రభుత్వం కార్యకర్తలపై బనాయిస్తున్న అక్రమ కేసులు, దౌర్జన్యాలు, అన్యాయాలకు రక్షగా డిజిటల్ బుక్ వుంటుందని తెలియజేశారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ మనుజారెడ్డి, ఏపీఎండీసీ మాజీచైర్‌పర్సన్ షమీమ్ అస్లాం, చేనేత విభాగం అధ్యక్షులు, కొత్తపల్లి మహేష్, చరణ్, చిన్న, రమేష్, ఇర్ఫాన్, రఫీ, ముణుశేఖర్, మల్లికార్జున, అమ్మజాన్, షమా, నాగమణి, వినుతా భాయ్, శారదరెడ్డి, ఈశ్వర్‌నాయక్, గ్రానైట్ మహేష్, యూనిస్, నూర్ మోదిన్, అబ్దుల్, ఎం.నవాజ్, యాసిన్, షానవాజ్, గుడిటి చరణ్, రోలింగ్ మల్లిక, శ్యామల, అపర్ణ, తాజ్‌బాషా పాల్గొన్నారు.



## బద్వేల్ వాసవి మాత అమ్మవారిని దర్శించుకున్న పలువులు తెలంగాణ అధికారులు



**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

దసరా శరన్నవరాత్ర మహోత్సవం సందర్భంగా బద్వేల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ స్టేట్ అడిషనల్ కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ ఈ.వెంకటచారి క్రైమ్ బ్రాంచ్ ఏ.సి.పి కె.యం కిరణ్ కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త టీ.వీ రావు, బీజేఎంపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగర్జున, జక్క సుబ్రమణ్యం, తో పాటు పలువురికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రటరీ శ్రీనివాసులు, యువజన సంఘం అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రరావుతో పాటు పలువురు కమిటీ సభ్యులు సాదర్వంగా ఆహ్వానం పలికి వాసవి మాత అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేయడం జరిగింది, అనంతరం తులసి వెంకట శివ నారాయణ స్వగ్రాహానికి చేరుకున్న పలువురు అధికారులకు వెంకట శివ నారాయణ సతీమణి ఇందుమతి కుటుంబ సభ్యులు సాధర్వంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం అక్కడ నుండి బ్రహ్మంగారిమఠంలోని ప్రత్యేక సమావేశానికి బయలుదేరి వెళ్లారు, ఈ కార్యక్రమంలో తులసి వెంకట శివ నారాయణ, తుమ్మలపెంట సురేష్ బాబు పబ్బ తి చక్రపాణి, మెంటా వెంకట నాగేంద్ర, వి. వెంకటరమణ జొన్నలగడ్డ సుధాకర్, (వస్త్రం) ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, రవీంద్రబాబు, నిఖిల్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, వల్లంకొండు వెంకట రాఘవేంద్ర, అనిత్, బండారు సురేష్ బాబు, పత్తి హరీష్ పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో దసరా ఉత్సవాలు

**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో ఆదివారం దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ, ప్రసాదు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించడం జరిగిందని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం కమిటీ ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్ వడ్లపూడి నాగభూషణం, తిరివీధి లక్ష్మణరావు, ఓబుల శెట్టి చిన్న సుబ్బరాయుడు, జాయింట్ సెక్రెటరీ చిప్పగిరి ఆంజనేయులు, దేవతి వెంకట సుధాకర్, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పత్తి సాయి పవన్, ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, ఇమ్మడిశెట్టి హరి మనోజ్, సెక్రెటరీ గూడూరు తరుణ్, నవీన్ సముద్రాల, అడ్వైజర్ కొప్పరపు తరుణ్, జాయింట్ సెక్రెటరీ మిట్ట సాయికుమార్, చీదెల్ల జగదీష్, ట్రెజరర్ ఓరుగంటి సాహసమిత్ర, కొప్పరపు గురు అంకిత్, జాయింట్ ట్రెజరర్ సముద్రాల సుబ్బారావు, మిట్టా సతీష్ కుమార్, మరియు పలువురు యువజన కమిటీ సభ్యులు తెలిపారు, రాత్రి శ్రీదర్బార్ కాళీ మాతదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, ప్రత్యేక ఉభయ దాతలుగా తుమ్మలపెంట సురేష్ బాబు సతీమణి సునీత వారి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేయడం జరిగింది, దసరా మహోత్సవం పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకునేందుకు విసెస సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు, ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జగన్మోహిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన వాసవి మాత అమ్మవారు

**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

శ్రీ మత్తన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్ర మహోత్సవం దసరా ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజారావు మరియు పలువురు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వేద పండితులు సుబ్బ నరసయ్య స్వామి ఆధ్వరంలో వైభవంగా నిర్వహించారు, పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో వాసవి మాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రసాదాలను స్వీకరించారు, రాత్రి శ్రీ జగన్మోహిని దేవి అలంకారం (తోటోత్సవం) అలంకారంలో వాసవి మాత అమ్మవారు పలువురు భక్తులకు దర్శనమిచ్చారు, ప్రత్యేక ఉభయ దాతలుగా కీర్తిశేషులు వల్లం కొండు సుబ్బరాయుడు సతీమణి కీర్తిశేషులు నారాయణమ్మ కుమారుడు వల్లంకొండు వెంకటరమణ (వార్త జర్నలిస్ట్) సతీమణి ధనలక్ష్మి కుమారులు వెంకట రాఘవేంద్ర, వెంకట అనిత్ కుటుంబ సభ్యుల కు వాసవి మాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు, ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో వివిధ రకాల ఆకులు వివిధ రకాల బొమ్మలు దేవుని ప్రతిమలతో చేపట్టిన తోటొస్తవం కార్యక్రమాన్ని పలువురు భక్తులను ఆకట్టుకునే విధంగా నిలిచింది, అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి సెక్రటరీ గంగిశెట్టి ధనలక్ష్మి మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి వందవాసి ధనమ్మ మెంట లక్ష్మి నారాయణమ్మ, బచ్చు నాగలక్ష్మి, పేర్ల కళ్యాణి, చలపతి కృష్ణకుమారి, దేవతి లక్ష్మీదేవి వల్లం కొండు శారద ఉరిమి పద్మావతి జూటూరు కళ్యాణి, పద్మావతి వెంకటసుబ్బమ్మ, వసుంధరతో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రరావు సెక్రటరీ పైడిమర్రి సురేష్ బాబు ట్రెజరర్ మాలేపాటి హరీష్ కుమార్, ఉపాధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ పైడిమరి సుబ్రహ్మణ్యం ఓరి మీ బ్రహ్మేంద్ర యాదాల పవన్ చింతకుంట రవి, గొంట్ల సత్యం, పలువురు మహిళలు ప్రత్యేక క్యూ లైన్ ద్వారా భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్న పలువురు భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి సుబ్బారావు, మాజీ సెక్రెటరీ మార్కెట్ యార్డు డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, తుమ్మలపెంట సురేష్ బాబు, జొన్నలగడ్డ సుధాకర్, పత్తి నాగేంద్ర ప్రసాద్, పబ్బతి చక్రపాణి మెంటా వెంకట నాగేంద్ర, పత్తి వెంకట నరసింహారావు, తులసి వెంకట శివ నారాయణ, దర్శి సుబ్రహ్మణ్యం, యాదల్ల కృష్ణమూర్తి, బచ్చు సురేష్ బాబు, బండారు సురేష్ బాబు పత్తి హరీష్ బైసాని కార్తీక్ పబ్బతి సత్యనారాయణ హజరత్ తోపాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు





## మహాలక్ష్మిదేవి ఆలయంలో శ్రీ సంతానలక్ష్మిదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :**

దసరా ఉత్సవాలలో భాగంగా మహాలక్ష్మిదేవి ఆలయంలో ఆదివారం అమ్మవారు సంతానలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయకమిటి అధ్యక్షులు పివిఎన్. ప్రసాద్, సెక్రటరీ కొలిశెట్టి రమేష్, ట్రెజరర్ చీదళ్ల వెంకటసుబ్బయ్యలతో పాటు పలువురు కమిటి సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం సంతానలక్ష్మిదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఇందులో భాగంగా అమ్మవారి తులాభారాన్ని పీవీఎన్ ప్రసాద్ ఆయన సతీమణి రమాదేవిలు ప్రారంభించారు. కార్యక్రమంలో పగలు ఉభయదాతలుగా బచ్చు వెంకటసుబ్బారావు, సతీమణి అనురాధా, కుమారులు వెంకటనాగ రూప్ సాగర్, సతీమణి వెంకట లావణ్య, కుమార్తెలు వెంకటలోకేష్‌కుమార్ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటిసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పత్తి శ్రీనివాసులు, తుమ్మలపెంట సుధాకర్, జూటూరు రవి, మాలేపాటి వెంకటసుబ్బయ్య(బీమా), కొలిశెట్టి శివప్రసాద్, మాలేపాటి సురేష్‌బాబు, సురేష్, వల్లంకొండు నాగరాజు తోపాటు పత్తి రమాదేవి, అనురాదా, కొలపర్తి హేమంత్ కుమార్, వెంకటసుమంత్, సుంకు నాగేంద్రకుమార్, పుల్లయ్య, లోకేష్, గ్రంధి సుమన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు. ప్రత్యేక ఉభయదాతలైన మెంటా నరసింపరావు, ఆయన కుమార్తెలైన ఉభయదాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి నాగారాజ, సతీష్, సుంకుశివ, తులసి సుమంత్, పబ్బతి సత్యం, మాజీమార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ భద్రకాళి వీరభద్రుని కళ్యాణోత్సవం



చండీ యాగం నిర్వహిస్తున్న పురోహితులు.



కళ్యాణ ఉత్సవ దాత కుటుంబ సభ్యులు.

**చిట్వేలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఉత్సవ విగ్రహాల ధాత బెంగళూరుకి చెందిన పద్మరాజు రామచంద్ర రాజు, ధర్మపత్ని పుష్ప కుటుంబ సభ్యులు హోమం, కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా గణపతి, స్వామి అమ్మవారి చండీయాగంను వేద పండితుల మంత్రోచ్చారణతో ఘనంగా నిర్వహించారు. తదుపరి స్వామి, అమ్మవారి కళ్యాణ మహోత్సవం కమనీయం రమణీయంగా సాగింది. కార్యక్రమంలో మండల వ్యాప్తంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హైదరాబాద్ వాసి రాహుల్ మహేష్, తూము పవన్ కళ్యాణ్, రాజంపేట వాసి నరసింహారావులు సహకారంతో ఆలయ పెద్దలు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమ విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ పెద్దలు ధన్యవాదాలు తెలిపారు.

## వొకేషనల్ ఎడ్యుకేషన్ ఇంటర్న్షిప్



**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేలు 10వ తరగతి విద్యార్థుల కోసం దసరా సెలవుల్లో వొకేషనల్ ఎడ్యుకేషన్ ఇంటర్న్షిప్ కార్యక్రమం నిర్వహిస్తోంది. ట్రైనర్ ఎం. అక్షయ్ కుమార్ (ఆటోమోటివ్ ట్రేడ్) మార్గదర్శకత్వంలో విద్యార్థులు హోండా, సుజుకి, హీరో, శ్రీ లక్ష్మీనరసింహ ఆటోమొబైల్స్, శ్రీ వెంకటేశ్వర ఆటో డెకార్స్ షోరూమ్ గ్యారేజీలలో 10 రోజుల ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ జిసిడిఓ వొకేషనల్ విభాగం అధికారి దార్ల రూత్ ఆరోగ్య మేరీ పరిశీలించి, విద్యార్థులను ప్రోత్సహించారు. మరియు ట్రైనర్ అక్షయ్ కుమార్‌ను అభినందించారు. ఆమె మాట్లాడుతూ, "ఇలాంటి ప్రత్యక్ష శిక్షణ విద్యార్థులకు వర్క్ ఎక్స్పీరియెన్స్ అందించి, చదువుపై ఆసక్తిని పెంపొందిస్తుంది" అని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంలో హెడ్‌మాస్టర్ జి.వి. సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, గ్యారేజ్ షోరూమ్ యజమానులు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక, ఈ కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రేడ్ నుంచి వాసుదేవ్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ నుంచి సునీత్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మందార్ టిఫిన్ హౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



మందార్ టిఫిన్ హౌస్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :**

స్థానిక వినాయక నగర్, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు నందు గబ్బిరెడ్డి జితేంద్ర నాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన మందార్ టిఫిన్ హౌస్‌ను ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రొద్దుటూరు ప్రజల కోసం టిఫిన్ హౌస్, వెజ్ అండ్ నాన్ వెజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ప్రొద్దుటూరు వాసులకు నూతన రుచులను సరసమైన ధరలకు అందించాలని వివరించారు. ఈ సందర్భంగా ఆయన టిఫిన్ హౌస్ ప్రాంగణాన్ని పరిశీలించి వినాయక నగర్, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు రెండు వైపులా దారి వుండటం కలిసి వచ్చే అంశమని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, ఈశ్వర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## మహాచండీ దేవి అలంకరణలో సత్యమ్మ తల్లి

**పీలేరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**



పీలేరు నియోజకవర్గం గండబోయినపల్లి దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం మహాచండిదేవి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం. ఉభయదారులుగా ఆలయ కమిటీ సభ్యులు అమరనాథరెడ్డి యర్రావాండ్లపల్లి గ్రామ ప్రజలు ఉదయం అమ్మవారికి సారే చీర నైవేద్యం సాంప్రదాయ దుస్తులు ధరించి సమర్పించారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థ ప్రసాద వితరణ కావించారు. ఆలయకమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఉబయదారులకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు. సత్యమ్మ తల్లికియర్రావాండ్లపల్లి పుట్టినిల్లు కావడం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఊరేగింపుతో తమ గ్రామానికి తీసుకెళ్లి గ్రామంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుని రాత్రి జాగరణ చేపించి రంగం సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మవారిని మేలుకొల్పి ప్రసన్నం చేసుకొని ఉదయమే ఆలయాన్నికి తీసుకొచ్చారు. అమ్మవారి ప్రత్యేక రథానికిపూలుఅలంకరణ కొరకు15000 హెచ్చించిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ పురుషోత్తమ రెడ్డి. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో కుసుమ శ్రేష్టి పుత్రిక

**ఒంటిమిట్ట సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్లో వెలిసిన అమ్మవారిశాలలో ఏడవ రోజు ఆదివారం మండల పురోహితులు శ్రీ వాసవి కన్యకా పంమేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్టుకు పంచామృతాభిషేకాలు నిర్వహించి చూడ ముచ్చటగా అలంకరించారు. భక్తులకు ఆలయ ప్రవేశం కల్పించారు. ఉభయ దారుల ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామ, అష్టోత్తర కుంకుమార్చన, మహా నివేదన, మంగళహారతి గైకొని భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంకాలం వాసవి కన్యక పరమేశ్వరి మాత శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులను కటాక్షించింది. సూర్యాస్తమయ పూజా కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. సహస్రనామ, అష్టోత్తర కుంకుమార్చన, నివేదన, దశ హారతులు మంగళ హారతి, మంత్రపుష్పం ఉభయ దారుల ఆధ్వర్యంలో అమ్మవారికి నిర్వహించడం జరిగింది. గాయత్రి దేవి అలంకారంలో ఉన్న వాసవి మాతను తిలకించుటకు ఆర్య వైశ్యులు తరలివచ్చారు.

## వైభవంగా శ్రీదేవి అలంకారంలో అమ్మవారు

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 28ప్రభాతవార్త:**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పోరుమామిళ్లలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 7వ రోజు శ్రీ దేవి అలంకారం అత్యంత వైభవంగా అమ్మవారు దర్శనం ఇచ్చారు. మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల నుంచి 5 గంటల వరకు మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు జరిగాయి. ఈ కకార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం, మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘంల ఆధ్వర్యంలో నిర్వహించారు.



దత్తాత్రేయ ఆలయంలోని అనగా అమ్మవారికి శరన్నవరాత్రి సందర్భంగా పూజలో పాల్గొన్న వెంకటేశ్వరరావు, నాగపార్వతి, సతీష్‌కుమార్, లలితా భవాని, రంగారెడ్డి, లక్ష్మిదేవి, రామస్వామి, వెంకటమ్మలు

## మానవత్వం చాటుకున్న బలిజ సేవాసమితి



**సుండుపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

మండలంలోని దిన్నెమీద బలిజపల్లికు చెందిన బోనంసెట్టి నాగరాజ కుమారుడు నాగచైతన్య 14 సంవత్సరాలు బోన్ బ్లడ్ క్యాన్ తో ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని కుటుంబ సభ్యులు పెద్దబలిజపల్లి సేవా సంఘానికి ఆర్థిక సహాయం చేయాలని కోరగా సేవాసంగం అధ్యక్షులు, నంద్యాల నాగరాజ, కమిటీ సభ్యులు, దాతల సహాకారంతో నాగచైతన్య ఆరోగ్యం కొరకు తండ్రి నాగరాజకు కువైట్ లో సేవాసంగం సభ్యులు దాతలు సహకారంతో 1,14,815 ఆర్థిక సహాయం అందజేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంగం అధ్యక్షులు నంద్యాల నాగరాజ, సభ్యులు, కమిటీ సభ్యులు, దాతలు, కోడూరు బొప్పాయి రైతులు ,రెడ్ బుల్ కంపెనీ పాల్గొన్నారు.

## ఆశ్రమానికి ఆటో కోసం విరాళం



**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 28 : ప్రభాతవార్త :**

బద్వేలు పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలోని నిరాశ్రయుల కోసం ఆటోకు 5,000 రూపాయలను ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ పల్లె సుబ్బారెడ్డి శ్రీమతి వెంకటసుబ్బమ్మ ల కుమారుడు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి 15,వ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికి అందజేశారు, అదివారం తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశయుల వసతి గృహంలోని అనాధ వృద్ధులకు రుచికరమైన అన్నదానం (బిరియాని ) మరియు పండ్లు స్వీట్లు పంపిణీ కార్యక్రమం ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ పల్లె సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా వితరణ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అనేక రకాలుగా ఆదరణ కోల్పోయిన అనాధ వృద్ధులకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు, అనంతరం ఆశ్రమం మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ పల్లె సుబ్బారెడ్డి ఆశ్రమానికి అడుగుతానే 5,000 రూపాయలు విరాళాన్ని అందజేయడం జరిగిందని ఇప్పటికీ అనేక దపాలుగా వారి కుమారుడు, కుమార్తెల పుట్టినరోజు పురస్కరించుకొని ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు బట్టలు, అన్నదానం పండు, స్వీట్లు వితరణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు చేపట్టడం సంతోష్ కమన్నారు వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీర్వాదాలు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వల్లంకొండు వెంకటరమణ, బండారు సురేష్ బాబు, మోలాలి, పత్తి హరితో పాటు పలువురు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రాజుని కలిసిన టిడిపి నేతలు



**సిద్ధవటం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజును సిద్ధవటం మండల టిడిపి నేతలు ఆదివారం అత్తి రాళ్ల గ్రామంలో కలిసి సత్కరించి పలు మండల సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని, టక్కోలి గ్రామంలో నూతన చౌక దుకాణం ప్రారంభోత్సవము, చేయాలని మండల టిడిపి నేతలు ఆహ్వానించారు ఈ సందర్భంగా, ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, పార్లమెంటు కార్యదర్శి నాగ మునిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారం కోసం కష్టపడ్డ గ్రామస్థాయి మండల స్థాయి కార్యకర్తలను నాయకులను గుర్తించి వారికి న్యాయం చేయాలని పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు ఇంటికే పరిమితం అయ్యారని అలాంటి కార్యకర్తలను గుర్తించి గ్రామ కమిటీ మండల కమిటీలులలో సముచిత న్యాయం చేయాలని తెలిపినట్లు వారు తెలిపారుఅక్టోబర్ 1 న,టక్కోలి గ్రామంలో నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు నూతన చౌక దుకాణం ప్రారంభోత్సవం చేస్తారని మండల టిడిపి నేతలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాజశేఖర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మాజీ డైరెక్టర్ మల్లు వెంకట సుబ్బారెడ్డి, సీనియర్ తెలుగుదేశం నాయకుడు కాడే చెంచయ్య నాయుడు, పార్ల శ్రీనివాసులు తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వ గళం గుర్రం జాషువా

### శ్రీశైలం ఆలయ చైర్మన్ రమేష్ నాయుడు

**రాజంపేట, సెప్టెంబర్28 ప్రభాతవార్త**

సమాజంలో సామాజిక సమానత్వం కోసం గుర్రం జాషువా తన కలం ద్వారా రచనల ద్వారా ప్రజలు మేలుకొలిపాయని శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు పేర్కొన్నారు. విశ్వమానవ సమానత్వంపై గర్జించిన కవి చక్రవర్తి, దళిత వర్గ జ్వాలా స్ఫూర్తి పద్మభూషన్ గుర్రం జాషువా అని కొనియాడారు. ఆదివారం జాషువా131 జయంతి సందర్భంగా మహనీయునికి రాజంపేటలోని జిఎంసీ కళ్యాణమండపంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షతన ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సామాజిక అసమానతలు రూపుమాపడానికి తన రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేసిన గొప్ప కవి అన్నారు. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని విశ్వమానవ సోభ్రాతృత్వం కోసం తన రచనల ద్వారా ఎంతో ప్రయత్నించారని అందుకే వారికి నవయుగ చక్రవర్తి అని బిరుదును అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తులుగా విచ్చేసిన గంగనపల్లి వెంకటరమణ పిసి రాయుడు కాకర్ల రాముడు, పి. శ్రీనివాసులు మాట్లాడుతూ గుర్రం జాషువా రచించి ఫిరుదౌసి ,ముంతాజ్ మహల్, కాంద సేవలు, గబ్బిలం లాంటి అనేక నవలల నుంచి ఎన్నో విషయాలు మనకు దొరక పడతాయని వారన్నారు. గుణం లేని వాడు కులం గొడుగు పడతాడు, పసలేనివాడు ప్రాంతం వసతుతాడు, జనులంతా ఒక కుటుంబం, జగమంతా ఒక నిలయం అని కొనియాడారు. మాజీ జడ్పిటిసి శివరామరాజు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు మాపడానికి గుర్రం జాషువా ఎంతో ప్రయత్నం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేటలోని పండితులు, కవులు, కళాకారులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.



గుర్రం జాషువా రచనల పుస్తకాలను ఆవిష్కరిస్తున్న నేతలు